27.01_Thur-Tharanam 1-8.qxd 1/26/2024 6:49 PM Page 1




www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025 RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శనివారం** జనవరి 27,2024
శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - హేమంత ఋతువుపుష్య మాసం - బహళ పక్షంతిథి:విదియ రా2.01 వరకువారం:శనివారం (స్థిరవాసరే) నక్షత్రం:ఆశ్రేష ఉ12.08 వరకు యోగం:ఆయుష్మాన్ ఉ7.43 వరకుకరణం:తైతుల మ1.04 వరకుతదుపరి గరజి రా2.01 వరకు వర్జ్యం:రా1.22 - 3.08దుర్ముహూర్తము:ఉ6.37 - 8.07అమృతకాలం:ఉ10.23 - 12.07రాహుకాలం:ఉ9.00 - 10.30యమగండ/కేతుకాలం:మ1.30 - 3.00
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 126 వైఎస్ఆర్/కడప శనివారం 27 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 126 YSR/KADAPA Saturday, 27 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# మీ కలల సాకారమే నా లక్ష్యం

### కుటుంబ పార్టీలను ఓడించండిభాజపా మేనిఫెస్టోకు సూచనలు పంపించండి యువ ఓటర్లతో ప్రధాని మోదీ



దిల్లీ: జనవరి 26 (తరణం బ్యూరో)దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువ ఓటర్లేనని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.అత్యధిక మెజారిటీతో సుస్థిర ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని, లోక్‌సభ ఎన్నికల్లో కుటుంబ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం దేశాన్ని అంధకారం నుంచి బయటకు తీసుకొచ్చిందని తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భాజపా యువమోర్చా ఆధ్వర్యంలో గురువారం యువ ఓటర్లతో నిర్వహించిన సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. శుక్రవారం నిర్వహించుకోనున్న 75వ గణతంత్ర దినోత్సవాన్ని ప్రస్తావిస్తూ.. అభివృద్ధి చెందిన భారత్‌ను ఆవిష్కరించుకోవడంలో రాబోయే 25 ఏళ్లు ఎంతో కీలకమైనవని, యువ ఓటర్లు ముఖ్య భూమికను వహించాలని కోరారు. లోక్‌సభ ఎన్నికల కోసం భాజపా మేనిఫెస్టోలో చేర్చాల్సిన అంశాలను నమో యాప్ ద్వారా పంపించాలని, అత్యుత్తమ సూచనలు చేసిన వారితో భేటీ అవుతానని మోదీ తెలిపారు. "కుటుంబ పాలన, బంధుప్రీతికి ప్రాధాన్యమిస్తూ కొన్ని పార్టీలు రాజకీయాల్లో యువత ఎదుగుదలను అడ్డుకున్నాయి. ఓటు హక్కుతో మీరంతా కుటుంబ పార్టీలను ఓడించాలి. పదేళ్లకు ముందు వారి భవిష్యత్తును అప్పటి ప్రభుత్వాలు అంధకారంలోకి నెట్టేశాయి. డిజిటల్ ఇండియా, స్టార్టప్ నినాదంతో మేం అవకాశాలు కల్పించాం. మీ కలలను నెరవేర్చటమే నా లక్ష్యం. ఇందుకు మోదీ గ్యారెంటీ" అని ప్రధాని వెల్లడించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ఇప్పటికీ ఓటు నమోదు చేసుకోని వారు ఆ పనిని పూర్తి చేయాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా సూచించారు.నా తరఫున ప్రజలే ఎన్నికల నగారా మోగిస్తారుఉత్తర్‌ప్రదేశ్‌లో రూ.19వేల కోట్లకు పైగా వ్యయంతో చేపట్టే అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బులంద్‌శహర్‌లో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. అభివృద్ధి నగారాను మాత్రమే తాను మోగిస్తానని, ఎన్నికల నగారాను తన తరఫున ప్రజలే మోగిస్తారని ఆయన తెలిపారు. తద్వారా తన సమయాన్ని ప్రజాసేవకు కేటాయిస్తానన్నారు. 'మీరంతా నా కుటుంబ సభ్యులు. మీ కలలు సాకారం చేయడమే నా లక్ష్యం' అని మోదీ స్పష్టం చేశారు.భాజపా ఎన్నికల ప్రచార గీతం ఆవిష్కరణలోక్‌సభ ఎన్నికల కోసం రూపొందించిన భాజపా ఎన్నికల ప్రచార గీతాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు జె.పి.నడ్డా గురువారం ప్రధాని మోదీ సమక్షంలో దిల్లీలో ఆవిష్కరించారు.

# తెలంగాణలో నియంతృత్వ ధోరణికి ప్రజలు చరమగీతం పాడారు:

### తమిళిసై



హైదరాబాద్: జనవరి 26 (తరణం బ్యూరో)మన రాజ్యాంగం ఎంతో మహోన్నతమైందని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. రాజ్యాంగ నిర్మాతలు ఎంతో ముందుచూపుతో వ్యవహరించి దానిని తయారు చేశారని చెప్పారు.అన్ని వర్గాల ఆశలు, ఆశయాల సాధనకు రాజ్యాంగం తోడ్పడిందని వివరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ పతాకాన్ని ఆమె ఎగురవేశారు. అంతకుముందు గవర్నర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, అధికారులు స్వాగతం పలికారు. పోలీసులు, సైనికుల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు.ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారుమన దేశం.. భిన్న జాతులు, మతాలు, కులాల సమాహారమని తమిళిసై అన్నారు. అందరినీ ఐక్యం చేసి ఒకే జాతిగా నిలబెట్టిన ఘనత రాజ్యాంగానిదేనని చెప్పారు. "బడుగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాజ్యాంగం మార్గదర్శకత్వంలో ముందుకెళ్లడం గర్వించదగ్గ విషయం. ఆ స్ఫూర్తికి భిన్నంగా పాలకులు ముందుకెళ్తే ప్రజలు ఊరుకోరు. గడిచిన పదేళ్లలో అలాగే వ్యవహరించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే రాష్ట్రం సాధించుకున్నాం. నియంతృత్వ ధోరణితో వెళ్లడాన్ని తెలంగాణ సమాజం సహించదు. ఎన్నికల్లో తీర్పు ద్వారా నియంతృత్వ ధోరణికి ప్రజలు చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అహంకారం, నియంతృత్వం చెల్లదని విస్పష్టమైన తీర్పు ఇచ్చారుప్రజల ముఖాల్లో ఆనందం చూడాలన్నదే లక్ష్యంవిధ్వంసానికి గురైన వ్యవస్థలను పునర్ నిర్మించుకుంటున్నాం. రాజ్యాంగ స్ఫూర్తితో పరిపాలిస్తేనే పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ప్రజాస్వామ్యానికి శోభనివ్వవు. అన్ని వర్గాల ఆకాంక్షల మేరకు కొత్త ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రజల ముఖాల్లో ఆనందం చూడాలన్నదే లక్ష్యం. ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణ మొదలైంది. 'మహాలక్ష్మి' కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మిగతా గ్యారంటీలనూ అమలు చేస్తాం. గాడితప్పిన వ్యవస్థలను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. అభివృద్ధి విషయంలో ప్రపంచంతో పోటీ పడేలా ప్రణాళికలు రచిస్తున్నాం.రూ.2 లక్షల రుణమాఫీకి బ్యాంకులతో సంప్రదింపులుసంక్షేమంలో సరికొత్త అధ్యాయం లిఖించేలా కొత్త ప్రభుత్వ పాలన ఉంటుంది. యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాం. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన పూర్తి కాగానే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపడతాం. దీనిపై ఎలాంటి అపోహలకూ యువతకు లోనుకావొద్దు. దావోస్ సదస్సులో రూ.40 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. ఇందుకు సీఎం, ఆయన బృందాన్ని అభినందిస్తున్నా. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రూ.2 లక్షల రుణమాఫీకి బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నాయి. ప్రజావాణి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసే యోచనలో ఉన్నాం" అని గవర్నర్ తెలిపారు.

# రిపబ్లిక్ డే వేడుకలు 2024: సంక్షేమ పాలనకు అభినందనలు.

### . ఏపీ ప్రభుత్వానికి గవర్నర్ కితాబు



అమరావతి : జనవరి 26 (తరణం బ్యూరో) గవర్నర్ ప్రసంగం ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలుభిన్నత్వంలో ఏకత్వం మన దేశ ప్రత్యేకతప్రజాస్వామ్య నిర్మాణంలో ప్రతీ ఒక్కరి పాత్ర ఉండాలిఐక్యమత్యంగా రాష్ట్రం అభివృద్ధి కోసం అంతా పని చేయాలిగత కొన్నేళ్లుగా రాష్ట్రం ఒడిదుడుకులను ఎదుర్కొందిప్రజల సహకారంతో సమస్యలు అధిగమించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందిఏపీలో ప్రస్తుత ప్రభుత్వం అంకిత భావంతో ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తోందికుల, మత, ప్రాంతాలకు అతీతంగా.. రాజకీయ వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు ఇస్తున్నారుసంక్షేమ పథకాల్ని నేరుగా ప్రజలకే అందిస్తున్నారుస్కూళ్లలో నాడు నేడుతో స్కూళ్ల రూపురేఖలే మారిపోయాయిగ్రామ, వార్డు సచివాలయాలు నేరుగా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారుఏపీ సంక్షేమ పాలనకు నా అభినందనలుప్రస్తుత పాలన రానున్న రోజుల్లో మంచి ఫలితం ఇస్తుందిశకటాల ప్రదర్శన తిలకిస్తున్న గవర్నర్ నజీర్, ఇతరులుపత్యేక ఆకర్షణగా సంక్షేమ శకటాలుసాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్‌సాయుధ దళాల పరేడ్‌ను సమీక్ష చేసిన గవర్నర్‌పోలీస్, ఇండియన్ ఆర్మీ, ఎన్‌సీసీ దళాల కవాతుప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సంక్షేమ పథకాల శకటాలుగణతంత్ర దినోత్సవం సందర్భంగా స్టేడియంలో పోలీసు , ఇండియన్ ఆర్మీ, ఎన్సీసీ దళాల కవాతుప్రదర్శనకు సిద్ధమైన వివిధ శాఖలకు చెందిన శకటాలుపోలీసుల గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్ నజీర్‌జాతీయ జెండాను ఆవిష్కరించిన గవర్నర్ అబ్దుల్ నజీర్‌హాజరైందిరాగాంధీ స్టేడియంలో రిపబ్లిక్ డే వేడుకలు హాజరైన సీఎం జగన్ దంపతులు, మంత్రులు, అధికారులుఏపీ అసెంబ్లీలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలుఅసెంబ్లీ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాంశాసనమండలి ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మండలి చైర్మన్ మోషేన్ రాజుగాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన స్పీకర్, మండలి ఛైర్మన్ ఏపీ సచివాలయంలో జెండా ఆవిష్కరణఏపీ సచివాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలుజెండా ఆవిష్కరించిన ప్రధాన కార్యదర్శి జవహార్‌రెడ్డిపాల్గొన్న పలువురు ఉ న్నతాధికారులువిజయవాడ స్టేడియంలో..విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం(%×+వీజ%)లో మరికాసేపట్లో దేశ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలురాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరుజెండా ఆవిష్కరించి.. పోలీసుల గౌరవ వందనం స్వీకరణఅనంతరం గవర్నర్ ప్రసంగంరాజ్‌భవన్‌లో హైటీ కార్యక్రమంరిపబ్లిక్ డే సందర్భంగా సాయంత్రం రాజ్‌భవన్‌లో హై టీ కార్యక్రమంహాజరుకానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యే అవకాశంఇదీ : సీఎం జగన్ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలుప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలుభిన్నత్వంలో ఏకత్వం మన దేశ ప్రత్యేకతప్రజాస్వామ్య నిర్మాణంలో ప్రతీ ఒక్కరి పాత్ర ఉండాలిఐక్యమత్యంగా రాష్ట్రం అభివృద్ధి కోసం అంతా పని చేయాలిగత కొన్నేళ్లుగా రాష్ట్రం ఒడిదుడుకులను ఎదుర్కొందిప్రజల సహకారంతో సమస్యలు అధిగమించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందిసంక్షేమ పథకాల్ని నేరుగా ప్రజలకే అందిస్తున్నారుస్కూళ్లలో నాడు నేడుతో స్కూళ్ల రూపురేఖలే మారిపోయాయిగ్రామ, వార్డు సచివాలయాలు నేరుగా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారుఏపీ సంక్షేమ పాలనకు నా అభినందనలుపస్తుత పాలన రానున్న రోజుల్లో మంచి ఫలితం ఇస్తుందిసాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్‌సాయుధ దళాల పరేడ్‌ను సమీక్ష చేసిన గవర్నర్‌పోలీస్, ఇండియన్ ఆర్మీ, ఎన్‌సీసీ దళాల కవాతుప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సంక్షేమ పథకాల శకటాలుఅసెంబ్లీ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాంగాంధీ చిత్రపటానికి నివాళు లర్పించిన స్పీకర్, మండలి ఛైర్మన్‌ఏపీ సచివాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలుజెండా ఆవిష్కరించిన ప్రధాన కార్యదర్శి జవహార్‌రెడ్డిపాల్గొన్న పలువురు ఉన్నతాధికారులురాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరుజెండా ఆవిష్కరించి.. పోలీసుల గౌరవ వందనం స్వీకరణఅనంతరం గవర్నర్ ప్రసంగంరిపబ్లిక్ డే సందర్భంగా సాయంత్రం రాజ్‌భవన్‌లో హై టీ కార్యక్రమంహాజరుకానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యే అవకాశం

# వెంకయ్యనాయుడు, చిరంజీవి 'విభూషణులు'..

### సీఎం జగన్, సీఎం రేవంత్ హర్షం



న్యూఢిల్లీ. జనవరి 26 (తరణం బ్యూరో):తెలుగు ప్రముఖులను దేశ అత్యున్నత పౌర పురస్కారాలు వరించాయి. ప్రముఖ సినీ నటుడు కొణిదెల చిరంజీవి, మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకు దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్‌కు ఎంపిక చేసినట్టు కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 2024 సంవత్సరానికిగాను మొత్తం 132 పద్మ పురస్కారాలను ప్రకటించారు. వీటిలో ఐదు పద్మ విభూషణ్, 17 పద్మభూషణ్, మిగతా 110 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి.ప్రఖ్యాత భరతనాట్య కళాకారిణి పద్మా సుబ్రమణ్యం, సామాజికవేత్త, సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్, అలనాటి బాలీవుడ్ నటి వైజయంతిమాల బాలిని కూడా పద్మ విభూషణ్ వరించింది. పద్మభూషణ్ ప్రకటించిన వారిలో సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి ఫాతిమా బీవీ, సినీనటుడు విజయ్‌కాంత్, ప్రముఖ బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి, నేపథ్య గాయని ఉషా ఉతుప్, ప్రముఖ బాలీవుడ్ సంగీత దర్శకుడు ప్యారేలాల్ శర్మ తదితరులున్నారు. వీరిలో ఫాతిమా, పాఠక్, విజయ్‌కాంత్ సహా 9 మందికి మరణానంతరం పురస్కారాలు దక్కాయి.

# జైపూర్‌లో మోదీ, మేక్రాన్ రోడ్ షో

జైపూర్: జనవరి 26 (తరణం బ్యూరో)ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఫ్రాన్సు అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మేక్రాన్ గురువారం జైపూర్‌లో రోడ్ షోలో పాల్గొ న్నారు. మోదీ ఆయనకు అయోధ్య రామాల యం ప్రతిమను కానుకగా అందజేశా రు.ఇద్దరు నేతలు జైపూర్‌లో మసాలా చాయ్ రుచిని ఆస్వాదించారు. ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు ప్రధాన అతిథిగా హాజరు కానున్న ఫ్రాన్సు అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మేక్రాన్ భారత్‌లో రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం జైపూర్‌కు చేరుకున్నారు.విమానాశ్రయం వద్ద గవర్నర్ కల్‌రాజ్ మిశ్రా, ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ఫ్రాన్సు అధ్యక్షుడికి రెడ్ కార్పెట్ పరిచి, అందంగా అలంకరించిన గజరాజులతో స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు నుంచి మేక్రాన్ అంబర్ కోటకు వెళ్లారు.



జంతర్‌మంతర్ వద్ద ప్రధాని మోదీ ఆయన్ను కలిశారు. పరస్పర కరచా లనం, ఆత్మీయ ఆలింగనాల అనంతరం ఓపెన్ టాప్ కారులో జంతర్‌మంతర్ నుంచి రోడ్ షోకు బయలుదేరారు. ప్రజలకు అభివాదం తెలుపుతూ హవా మహల్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి తాజ్ రామ్‌బాగ్ ప్యాలెస్‌కు చేరుకుని, ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

27.01_Thur-Tharanam 1-8.qxd 1/26/2024 6:49 PM Page 2



# ఘనంగా ఎమ్మెల్యే మేడా వేంకట మల్లికార్జున్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు




రాజంపేట.జనవరి.26 (తరణం ప్రతినిధి) రాజంపేట ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యులు మేడా వేంకట మల్లికార్జున్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను రాజంపేట నియోజక వర్గంలో ఉన్న నాయకులు, మేడా అభిమానులు,కార్యకర్తలు అత్యంత వైభవంగా నిర్వహించి సంబరాలు చేసుకున్నారు.కేక్ ను కట్ చేసి వచ్చిన వారికి పంచి పెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనసున్న మహారాజు, స్వభావి,ప్రజా నాయకుడు రాజంపేట శాసనసభ్యులు మేడా వేంకట మల్లికార్జున్ రెడ్డి ఆయు ఆరోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని వారు అందరూ కోరారు.

# పోలిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

రాజుపేట. జనవరి.26 (తరణం ప్రతినిధి)రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు శుక్రవారం పోలిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పోలిశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ మన దేశం బలమైన దేశంగా ముందుకు సాగడానికి ఈ రోజు మనందరికీ ధైర్యాన్ని స్ఫూర్తిని ఇస్తుందన్నారు. రిపబ్లిక్ అంటే దేశంలో నివసించే ప్రజల అత్యున్నత శక్తి దేశాన్ని సరైన దిశలో తీసుకెళ్లడానికి రాజకీయ నాయకులుగా తమ ప్రతినిధులను ఎన్నుకునే హక్కు ప్రజలకు మాత్రమే ఉందన్నారు. ఆ హక్కును సరైన మార్గంలో వినియోగించగా పోవడం వలన ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో అన్ని అరాచకాలు ఎస్సీ ఎస్టీ కేసులు తప్ప ప్రజలకు ఎటువంటి సహాయాన్ని కూడా అందించలేదని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో జనసేన తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎం వెంకటేశ్వరరావు, భాస్కర పంతులు, కత్తి సుబ్బరాయుడు, దినకర్ బాబు, గోపి, ఆచారి, గోపాల్, చౌదయ్య, రామ శ్రీనివాస్, కిషోర్, చంగల్ రాయుడు, తదితరులు పాల్గొన్నారు.




# ఆకేపాటి భవన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



రాజంపేట. జనవరి.26 (తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణ లోని నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (అకేపాటి భవన్)లో శుక్రవారం ఘనంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన జిల్లా పరిషత్ చైర్మన్ అకేపాటి అమర నాథ్ రెడ్డి,సోదరుడు అకేపాటి అనిల్ కుమార్ రెడ్డిలు.ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ పార్టీ కన్వీనర్ జె.కృష్ణ యాదవ్,పట్టణ జేసీ కన్వీనర్ వద్దే రమణ,పార్టీ సీనియర్ నాయకుడు పోలా రమణా రెడ్డి,పార్టీ నాయకులు కుండ్ల రమనా రెడ్డి, రాము యాదవ్,గుల్జార్ బాషా,యోగిశ్వర్ రెడ్డి, నడి వీధి సుధాకర్, తాళ్ళపాక శేఖర్,పార్టీ సీనియర్ నాయకుడు చొప్పా యల్లా రెడ్డి,డీలర్ సుబ్బరామిరెడ్డి,పోలి మురళి మోహన్ రెడ్డి,పాపినేని విశ్వనాథ్ రెడ్డి,రెడ్డి మాసి రమేష్ నాయుడు,పోలి వేణు గోపాల్ రెడ్డి,దాసరి పెంచలయ్య,దండు గోపి, జహీద్ అలీ,మసూద్,%ఎఎ% సుబ్బారెడ్డి,చికెన్ శ్రీను,యర్రబల్లి రఘు నాథ్ రెడ్డి,మిరియాల సురేఖ,గౌస్ బాషా, రిటైర్డ్ ఆర్డిఓ ఈశ్వరయ్య, గోవిందు బాల కృష్ణ,సుబ్బరాజు, అమర,బిళ్ళ నరేష్,కళ్యాణ్,శ్రీను,తదితరులు ఉన్నారు.

# అన్నమాచార్యలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాజంపేట.జనవరి.26 (తరణం ప్రతినిధి)రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్ మరియు ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సి. రామచంద్రారెడ్డి పాల్గొనిరిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు మనం స్వేచ్ఛగా, ఆనందంగా ఉండటానికి గల కారణం ఎందరో మహనీయుల త్యాగఫలమని గుర్తు చేస్తూ వారి త్యాగాలను స్మరించుకున్నారు. ప్రతి ఒక్క పౌరుడు గొప్పవారి అడుగు జాడల్లో నడిచి దేశానిక సేవలు చేయాలన్నారు. అవినీతిని నిర్మూలించి దేశాభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. దేశానికి సైనికులు, రైతులు చాలా ముఖ్యమని వారియొక్క కృషి ప్రశంసనీయమని కొనియాడారు. రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని వ్యాసరచన, వక్తృత్వ పోటీలు , సాంస్కృతిక పోటీలు, క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్ డాక్టర్ సి రామచంద్రారెడ్డి చేతులు మీదుగా ప్రశంసా పత్రాలు మరియు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణగారు, అన్నమాచార్య ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి . స్వర్ణలత, బిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. జయరామిరెడ్డి, అన్నమాచార్య పీజీ కాలేజ్ ఆఫ్ కంప్యూటర్ స్టడీస్ ప్రిన్సిపాల్ డాక్టర్. డిజె. సమతా నాయుడు, డీన్స్, వివిధ విభాగాధిపతులు, ఫిజికల్ డైరెక్టర్ శ్రీ బి నాగముని, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# కడప కోర్టు ప్రాంగణంలో 75 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు





కడప, జనవరి 26 (తరణం ప్రతినిధి )75 వ భారత గణతంత్ర దినోత్సవము సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి – జి శ్రీదేవి కడప కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగుర వేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనమందరం ఈ ఏడాది 75 వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం, భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నుండి అమలులోనికి వచ్చింది అప్పటినుండి మనమందరము ఈరోజును గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నాము అని అన్నారు. ఈరోజు భారత దేశానికి సంపూర్ణ స్వరాజ్యం వచ్చిన రోజు, ఎందరో త్యాగ ఫలితము అని అన్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన న్యాయమూర్తులకు, న్యాయశాఖ ఉద్యోగులకు, న్యాయవాదులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారిచే బహుమతులు అందజేశారు.ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి.గీత, నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దీన బాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కవిత, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రదీప్ కుమార్ , ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.నందిని , రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.భార్గవి , మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.విజయలక్ష్మి , బార్ ప్రెసిడెంట్ శ్రీ రాఘవరెడ్డి , ఏపీపీలు, ఏజేపీలు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





కడప జనవరి 26 (తరణం విలేకరి) కడప నగరం ఎన్జీవో కాలనీ లోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ నందు గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ బి నాగరాజు పాల్గొని రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు మనం స్వేచ్ఛగా ఆనందంగా ఉండడానికి గల కారణం ఎందరో మహనీయుల త్యాగబలం అని గుర్తు చేస్తూ వారి త్యాగాలను స్మరించుకున్నారు ప్రతి ఒక్క విద్యార్థి వారి అడుగుజాడల్లో నడిచి దేశానికి సేవ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మిన్ ఆఫీసర్ మల్లికార్జున స్వామి, వైస్ ప్రిన్సిపాల్ వి .శివప్రసాద్, సీనియర్ లెక్చరర్స్ చార్లెస్ రామాంజనేయులు సుభాష్ శరత్ నాగరాజా, వనిత, చరిత, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మెగాస్టార్ చిరంజీవి గారినీ కలిసిన ప్రముఖ సంఘా సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దిన్



రాయచోటి జనవరి 26 తరణం ప్రతినిధి ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ లో ఉన్న చిరంజీవి బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ నందు మరియు సేవా విభాగంలో ప్రముఖ సంఘ సేవ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తను ఇప్పటివరకు 48 సార్లు రక్తదానం చేశానని, 28 వేల మందికి పై అర్హులకు ప్రత్యక్షంగాను పరోక్షంగా రక్తం అందించానని, సుమారు 200 కి పైగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసాను అని తెలియ చేశారు. రక్తం దొరకక ఏ ఒక్కరూ చనిపోకూడదు అనే మెగాస్టార్ చిరంజీవి గారి ఆశయంతో ముందుకె ళ్తున్న డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారిని పద్మభూషణుడు మెగాస్టార్ శ్రీ చిరంజీవి గారు స్వయంగా అభినందించడం జరిగింది. మెగాస్టార్ చిరంజీవి గారిని కలవాలని నాకు ఊహ తెలిసినప్పటి నుండి తీరని కోరికగా ఉన్నింది ఆ కోరిక మన వరల్డ్ రికార్డ్ బ్లడ్ డోనర్ డాక్టర్ సంపత్ కుమార్ గారి ద్వారా నెరవేరిందని ధన్యవాదములు తెలియచేశారు.

# ఎందరో అమర వీరుల త్యాగఫలమే గణతంత్ర వేడుకలు

**పోతుగుంట రమేష్ నాయుడు**

రాజంపేట. జనవరి 26(తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణ పరిధిలోని డిబిఎన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజలు జరుపుకునే పండుగలు రెండు ఉంటాయనీ ఒకటి ఆగస్టు 15న ,రెండు జనవరి 26న కుల మతాల కతీతంగా, వర్గాల కతీతంగా దేశ ప్రజలందరూ జరుపుకునే పండగ ఈ రెండు పండగలని అన్నారు. స్వతంత్రం కోసం అనేకమంది వీరులు త్యాగఫలంగా నేడు మన%శీ% స్వేచ్ఛ స్వతంత్ర జరుపుకుంటున్నాం అన్నారు. ఈ సందర్భంగా స్వతంత్రం కోసం పోరాడిన లాలా లజపతిరాయ్, ఝాన్సీ లక్ష్మీబాయి ,సుభాష్ చంద్రబోస్, నేతాజీ, మహాత్మ గాంధీ, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇలా అనేకమంది వారందరినీ స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చక్కగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. పిల్లలందరికీ మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది. పిల్లలందరూ చక్కని వస్త్ర వస్త్రధారణతో, జాతీయ నాయకుల యొక్క వేషధారణతో ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంఈఓ నిర్మల, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు స్వర్ణలత, చంద్రారెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో జిలకర మురళి రాయల్



పుల్లంపేట జనవరి 26( తరణం విలేకరి) జనసేన పార్టీకి రైల్వే కోడూరు నియోజకవర్గ స్థానానికి పరిపూర్ణంగా సమాజ సేవల అందించగల వారే జనసేన పార్టీకి అభ్యర్థి అవసరమని జిలకర మురళి రాయల్ అన్నారు .జనసేన పార్టీ ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు నిమగ్నమయ్యారు. గత 20 సంవత్సరాల నుండి రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఏ ఒక్క మండలానికి కాని నియోజకవర్గ స్థాయిలో కాని సమాజ సేవ చేసినటువంటి ఎమ్మెల్యేలు ఎవరూ లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .పార్టీ నాయకులు కార్యకర్తలు మురళి కలిసి ఓబులవారిపల్లి మండలం పుట్టుక వారి పల్లె హరిజనవాడకు చెందిన పుట్టుక సుబ్బరాయుడు రిటైర్డ్ ఎంప్లాయ్ ని ఎన్నుకున్నారు పుట్టుక సుబ్బరాయుడు నీతి నిజాయితీ మారుపేరు అని గవర్నమెంట్ వారు ఆయనకు అప్పగించిన సేవలను సమాజానికి ఉపయోగపడేలా అన్ని మండలాలలో నీతి నిజాయితీగా పనిచేశాడని పోటీకి సుబ్బరాయుడు అయితే మన జనసేన పార్టీకి మంచి పేరు తెస్తాడని వారు అభిప్రాయపడ్డారు. పుటిక సుబ్బరాయుడు మాట్లాడుతూ నాకు ప్రభుత్వం వారు అప్పగించిన బాధ్యతలను వినయ విధేయతలతో అందరికీ సమాజ సేవ అందించానని ఇంక సమాజానికి నా సేవలు అందించాలని ఎవరైనా ఏ పార్టీ వారైనా నన్ను సేవలో ఉపయోగించుకుంటే నేను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుటకు సిద్ధంగా ఉన్నానని తద్వారా నా సేవలను పరిపూర్ణంగా అందిస్తానని సుబ్బరాయుడు పేర్కొన్నారు. తాటంశెట్టి నాగేంద్ర రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ జీలకర్ర మురళి మన పార్టీ నాయకులు కార్యకర్తలు పుట్టుక సుబ్బరాయున్ని ఎన్నుకున్నందుకు నేను ఎంతో సంతోషిస్తున్నానని పై నాయకుల దగ్గర నా వంతు నేను కృషి చేస్తాను అని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారం లో కి వస్తేనే ప్రజలకు నిజమైన స్వాతంత్రం.

## 75 వ ఘనతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మదనపల్లి నియోజక వర్గం నాయకులు రెడ్డి సాహెబ్.



మదనపల్లె జనవరి 26, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘణంగా 75 వ ఘనతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. మదనపల్లి నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ను ఎగుర వేసి వందనం గావించారు. అలాగే నియోజక వర్గం ప్రజలకు, పార్టీ నాయకులు కార్యకర్తలకు ఘనతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమలు లోనికి వచ్చిన రోజు న ఘనతంత్ర దినోత్సవం గా దేశ ప్రజలు ఘణంగా జరుపుకోవడం జరుగు తోందని స్పష్టం చేశారు. స్వాతంత్రానికి మునుపు భారతదేశ ప్రజలు అనేక రకాలుగా పీడించ బడ్డారని, ఆ పరిస్థితుల నుండి దేశానికి స్వాతంత్రాన్ని సాధించడంలో కాంగ్రెస్ పార్టీ కృషి అమోఘం అన్నారు. ఈ ప్రయత్నంలో ఎంతోమంది స్వాతంత్రం కోసం అశువులు భాసారని గుర్తు చేశారు. 2024 లో కాంగ్రెస్ పార్టీ కి తిరిగి పూర్వ వైభవం రానున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితులు నుండి దేశానికి స్వేచ్ఛ ను అందించడానికి రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర ను చేపట్టడం జరిగిందన్నారు. దాన్ని అడ్డు కోవడానికి అనేక కేసులు పెట్టడం ద్వారా నే కేంద్రం వైఖరి వెల్లడి అవుతోందని చెప్పారు. దేశ ప్రజలందరికి నిజమైన స్వాతంత్ర్యం కోసం, పాటు పడుతున్న కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు అండగా నిలిచి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మీనాకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వెంకటరమణ, ఎల్. చలపతి, ఈ. రవి, రూరల్ అధ్యక్షులు వై. సురేంద్రరెడ్డి, డాక్టర్ ఎస్ కె. డాక్టర్ బాషా, చల్లా నాని, మహబూబ్ పీర్, మహమ్మద్ అలీ, షామీర్, విజయ్ కుమార్, రాజశేఖర్ నాయక్, సయ్యద్, కాశిం, బి. శరత్ కుమార్ రెడ్డి, బయ్యారెడ్డి, రమేష్, ఆర్. నాగరాజు, అన్వర్, అమిర్ జాన్, భార్గవ్, నరేంద్ర, వెంకట రమణ, ఈశ్వరమ్మ, ఎస్ కె. యునీస్, బాను మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం అపహాస్యం

## ఘనతంత్ర్య వేడుకలలో టిడిపి నేత మేడా విజయ శేఖర్ రెడ్డి
## రా.. కదిలిరా బహిరంగ సభకు తరలిరావాలని పిలుపు..






రాజంపేట.జనవరి.26 (తరణం ప్రతినిధి)రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని టీడీపీ నేత మేడా విజయ శేఖర్ రెడ్డి (మేడా బాబు ) తెలియజేశారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజంపేట జాతీయ రహదారి వద్ద ఉన్న టిడిపి కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అందరో మహానుభావుల త్యాగ ఫలితంతో నేడు భారతీయులు స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత జాతికి అందించిన రాజ్యాంగం నేడు అపహాస్యం పాలవుతోందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అట్టడుగు వర్గాల ప్రజల నుంచి ప్రతి ఒక్కరికీ అన్యాయం జరుగుతోందని ఆవేదన చెందారు. విద్యుత్తు, ఆర్టీసీ చార్జీలు పెంచడంతో పాటు నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతూ సామాన్య ప్రజలకు బ్రతుకు పెనుభారం అయిందని అన్నారు. చెత్త మీద కూడా కన్ను వేసిన దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని ఆరోపించారు. జగన్ రెడ్డి సామంత రాజులను ప్రోత్సహిస్తూ సాండ్, మైన్, ల్యాండ్ మాఫియాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. ఈ అరాచక పాలనకు చరమగీతం పలికేందుకు నారా చంద్రబాబు నాయుడు రా.. కదలిరా నినాదంతో ప్రజలను చైతన్య వంతులను చేస్తూ వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు సర్వం సిద్ధం చేశారని తెలిపారు. శనివారం పీలేరులో జరిగే రా.. కదిలిరా బహిరంగ సభకు రెండు వందల వాహనాలలో భారీ జన సందోహంతో తరలి వెళుతున్నట్లు తెలిపారు. ఈ సభకు నియోజకవర్గం లోని టీడీపీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం రా.. కదలిరా పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనతంత్ర దినోత్సవ వేడుకలు



సిద్ధవటం దిగువపేట నందు ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శంకరయ్య హాజరై ప్రసంగిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను విధివిధానాలను ప్రతి ఒక్కరూ పాటించాలని భారతదేశ గౌరవాన్ని కాపాడాలని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ వినోద్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశంలో మొదటిసారిగా 1950 జనవరి 26వ తేదీన భారత ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ఆమోదించి అప్పటినుంచి ఇప్పటివరకు కూడా ప్రతి సంవత్సరము గణతంత్ర దినోత్సవ వేడుకలను భారత దేశమంతా చాలా ఘనంగా నిర్వహిస్తున్నారని అలాగే 1947 ఆగస్టు 29 నుంచి 1949 నవంబర్ 26 వరకు మన ముసాయిదా కమిటీ చైర్మన్ అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు వారి సహబంధం భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కాలంలో పూర్తి చేయడం జరిగిందని ఇందులో 395 నిబంధనలు 22 భాగాలు 8 షెడ్యూల్ గా మొదటిసారిగా భారత రాజ్యాంగాన్ని రాయడం జరిగిందని తెలిపారు అలాగే భారత రాజ్యాంగ అన్ని నిబంధనలు ప్రతి విద్యార్థి తెలుసుకొని వాటిని తూచా తప్పకుండా పాటించాలని భారతదేశ గౌరవాన్ని కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలన చాటాలని విద్యార్థులకు తెలియ చేశారు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ శ్రీరామ్ కిరణ్ కుమార్ మరియు హెచ్ఎం శ్రీవాణి పాఠశాల అధ్యాపకు బృందం శివకుమారి , శారద, రాణి, వరలక్ష్మి,, కరీమునిషా, లక్ష్మీ సువర్ణ, సుమతి పాల్గొన్నారు

# సిమ్ బేస్డ్ వాకీ టాకీస్ కొనుగోలుకు దరఖాస్తులు

## -జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్

కడప, జనవరి 26 (తరణం బ్యూరో)వైయస్ఆర్ జిల్లా నూతన కలెక్టరు వారి కార్యాలయం నందు మోటోరోలా పుష్ టు టాక్ ఓవర్ సెల్యులర్ రేడియోస్ (సిమ్ బేస్డ్ వాకి అండ్ టాకీస్) కొనుగోలు చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మోటోరోలా పుష్ టు టాక్ ఓవర్ సెల్యులర్ రేడియోస్ కాన్ఫిగరేషన్ 2024 జనవరి 26వ తేది నుండి 2024 ఫిబ్రవరి 05వ వ తేది మధ్యాహ్నం 02.00 గంటల వరకు పరిపాలన అధికారి, కలెక్టరు వారి కార్యాలయము (సి. బ్లాక్) నందు లభించును అని అన్నారు, దరఖాస్తుదారులు దరఖాస్తు కొరకు రూ.10,000/-లను “జాయింట్ కలెక్టరు, కడప” వారి పేరున డి.డి. చెల్లించి దరఖాస్తు పారాలను స్వీకరించవలెనన్నారు. పూర్తి చేసిన దరఖాస్తును 2024 ఫిబ్రవరి 05 వ తేది మధ్యాహ్నం 03.00 గంటల సమయం లోపు సమర్పించవలెను అని అన్నారు. 2024 ఫిబ్రవరి 7 వ తేదిన సాయంత్రం 04.00 గంటలకు టెండర్లు తెరవబడుతాయని అని అన్నారు. టెండర్లకు సంబంధించి అన్ని అర్హతలు, షరతుల వివరాలను దరఖాస్తుతో పాటు ఇవ్వబడునని జేసీ ప్రకటనలో పేర్కొన్నారు.

# అక్రమంగా మద్యం విక్రయించే సుధీర్ అరెస్ట్



కడప జనవరి 26 (తరణం క్రైమ్ రిపోర్టర్) కడప నగరం రాజారెడ్డి వీధికి చెందిన సుధీర్ ( 40) గత కొద్ది కాలముగా చింతకొమ్మదిన్నె మండలం మామిళ్ళ పల్లె పంచాయతీ ఇందిరానగర్ లో నివాసం ఉంటున్నాడు మద్యం అక్రమంగా నిలువ ఉంచడం నగరంలోని చిన్నచోక్ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా మద్యంలో విక్రయించే వాడని పోలీసుల విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుసుకొని నిందితుడైన సుధీర్ చిన్న చౌక్ పాత బైపాస్ సర్కిల్లో స్మశానం వెనుక రెండు నల్లని లగేజ్ బ్యాగులు ఆరు అట్టపెట్టెలలో దాచి ఉంచాడు క్వార్టర్, ఆఫ్ ఫుల్, బాటిల్లు స్వాధీనం చేసుకున్నారు వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని సీఐ నరసింహారెడ్డి తెలిపారు నిందితుని పట్టుకొని మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకోవడంలో కృషిచేసిన సిఐని ఎస్ఐలను స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది బి బాలరాజు ఏ మురళీమోహన్ కానిస్టేబుల్ జనార్ధన్ రెడ్డి చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ చెందిన హెడ్ కానిస్టేబుల్ సి శివకుమార్, ఎన్ వేణుగోపాల్ జయ రామ సుబ్బారెడ్డి కానిస్టేబుల్ సి సుధాకర్ యాదవ్ ఏ శివప్రసాద్ పివి శ్రీనివాసులు భాష కే నాగరాజు పి ఖాదర్ హుస్సేన్ లను కడప డిఎస్పి ఎండి షరీఫ్ ప్రశంసించి రివార్డుల కోసం సిఫారసు చేశారు

# వెలుగు ప్రత్యేక పాఠశాల, వృద్ధాశ్రమం నందు నేడు 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.




మదనపల్లి జనవరి 26, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వెలుగు ప్రత్యేక పాఠశాల మరియు వృద్ధాశ్రమం నందు నేడు 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మదనపల్లి మండలం, కోళ్ళబైలు పంచాయతి, అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల మరియు వృద్ధాశ్రమం నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిధిలైన వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి , వెలుగు ట్రెజరర్ ఎన్. రఘునాథ్ రెడ్డి ని మరియు వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి లు హాజరు కాగా పిల్లలు మరియు వృద్ధులు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. వెలుగు సెక్రటరీ యం . ఉదయ్ మోహన్ రెడ్డి , వెలుగు ట్రెజరర్ ఎన్ . రఘునాథ్ రెడ్డి పతాకావిష్కరణ గావించగా సిబ్బంది, పిల్లలు మరియు వృద్ధులు జెండా వందనం చేశారు. అనంతరం అందరూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అందరు శాంతి యుతంగా ఉండాలని, అహింసను మానుకోవాలని తెలిపారు. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం వలన భారతీయులందరం కలిసికట్టుగా 74 సంవత్సరాలు పూర్తి చేసుకొని 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని తెలిపారు. అనంతరం పిల్లలకు మరియు వృద్ధులకు బిస్కెట్స్ , చాక్లెట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ యం. గీత , యం. స్వీటీ వెలుగు సిబ్బంది, పిల్లలు మరియు వృద్ధులు పాల్గొన్నారు.



పెండ్లి మర్రి 26 ,జనవరి (తరణం విలేఖరి) పెండ్లి మరి మండల కేంద్రమైన రెవిన్యూ ఆఫీసు నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయభాస్కర్ రాజు పాల్గొన్నారు అనంతరం ఆయన చేతుల మీదుగా జెండాను ఎగరవేయడం జరిగింది ,తరువాత 75 వ భారత గణతంత్ర దినోత్సవం గురించి మాట్లాడుతూ ఎందరో మహానుభావులుమరియు గొప్ప నాయకులు చేసిన త్యాగాలను కొనియాడటం, అలాగే తమ సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని ఉన్నత స్థాయికి అధిరోహించాలని పేర్కొన్నారు, కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది అలాగే పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవం దేశభక్తిచాటినసుబ్బయ్య దంపతులు




కడప జనవరి 26 (తరణం విలేకరి)గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం కడప ప్రెస్ క్లబ్ అంతా శుభ్రం చేసినసుబ్బయ్య దంపతులు. ఉదయం 7 గంటలకే జాతీయ గీతాన్ని సెల్ఫోన్ లో వింటూ వింటూ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు వారు. దంపతులు గత 17 సంవత్సరాలుగా కడప ప్రెస్క్లబ్ లో పనిచేస్తున్నారు.17 సంవత్సరాలుగా స్వాతంత్ర , గణతంత్ర దినోత్సవాలసందర్భంగా ఉదయాన్నే జెండానుఎగురవేస్తున్న సుబ్బయ్య దంపతుల దేశభక్తి అభినందనలు.

# అంబేద్కర్ కోరుకున్న "స్టేట్ సోషలిజం" సాధించడమే తక్షణకర్తవ్యం.

**-చెడ్డవారి చేతిలో మంచి రాజ్యాంగమైనా చెడ్డగా అమలవుతుందన్న అంబేద్కర్ హెచ్చరిక నేడు దేశంలో నిజమైంది.**

**భారత రాజ్యాంగంలో "సామాజిక విప్లవ" లక్షణాలు ఉన్నాయి.**

**-"రాజ్యాంగ పీఠిక" సామాజిక విప్లవ ప్రతిపాదనపత్రాన్ని కాపాడుకోవాలి.**

**- హిట్లర్ లాగా మోడీ రాజ్యాంగాన్ని తొక్కిపట్టి నియంతృత్వాన్ని ప్రవేశపెడుతున్నారు.**

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్.**




కడప , చిన్న చౌక్ , జనవరి -26-(తరణం విలేఖరి )- జనవరి 26వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు, కడప స్థానిక ఐటిఐ సర్కిల్, మహాత్మా గాంధీ విగ్రహం ముందు కార్మిక, కర్షక ఐక్య వేదిక ఆధ్వర్యంలో, బిజెపి మోడీప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై, రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ ప్రజాసంఘాల కేంద్ర కమిటీల పిలుపు మేరకు, "నిరసన ఆందోళన" నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన ఆందోళననుద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, కడపజిల్లా ప్రజాతంత్ర ఉద్యమనేత జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... ప్రపంచ ప్రగతిశీల రాజ్యాంగాల నుండి, నాటి యు.ఎస్.ఎస్.ఆర్. సోషలిస్టు రాజ్యాంగంనుండి, భారతదేశ సాంస్కృతిక, సామాజిక, సాంఘిక, ఆర్థిక ప్రత్యేక పరిస్థితులనుండి, గాంధీ, నేతాజీ, అంబేద్కర్ ఆలోచనల కూర్పు "భారత రాజ్యాంగం" అని తెలిపారు. భారత "రాజ్యాంగ ముసాయిదా కమిటీ" చైర్మన్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లిఖితపూర్వక రాజ్యాంగంలోని ఆర్టికల్స్14 నుండి 18 వరకు సమానత్వహక్కు, ప్రాథమిక హక్కుగానూ, స్వేచ్ఛ హక్కును19 నుండి 22 వరకు, 29,30 సాంస్కృతిక విద్యా హక్కులు కల్పించారన్నారు, ఆర్టికల్ 30,31 లో ఆస్తి హక్కు పొందుపరిచి, వాటిని ప్రాథమిక హక్కులనుండి తొలగించి, భారత రాజ్యాంగం అంతిమంగా సాధించాల్సినలక్ష్యం ఆదర్శక హక్కుల్లోకి చేర్చారన్నారు. ఆర్టికల్ 226, 227లో "రాజ్యాంగ పీఠిక" కు భిన్నంగా పార్లమెంటు, అసెంబ్లీలో ఏపార్టీ పాలక ప్రభుత్వాలైన చట్టాలు, రాజ్యాంగ సవరణలుచేస్తే చెల్లవని సుప్రీంకోర్టు తీర్పులు ఇవ్వాలని రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. దేశంలో వేల సంవత్సరాలుగా అంటరానితనం, సామాజిక వెనుకబాటుతనం, సాంఘికవిద్య లేనితనం, ఆర్థిక అభివృద్ధిలేని వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు, నిరుపేదలకు, బలహీన వర్గాలకు, భూమిలేని పేదలకు, ఫ్యాక్టరీ, మున్సిపల్ కార్మికులకు రక్షణగా, దేశంలోని నేటితరం యువతి, యువకులను మానసిక, శారీరక దోపిడీచేస్తున్న, సూపర్ లాభాలు ఆర్జిస్తున్న దోపిడీవర్గాలకు అనుకూలమైన లిబరలైజేషన్, ప్రైవేటేజేషన్, గ్లోబలైజేషన్ ఎల్.పి.జి. యుగంలో కూడా, కార్మిక, రైతు, చేతివృత్తుల, ఉపాధ్యాయ, ఉద్యోగ, వివిధ శ్రామిక వర్గాలవారి కష్ట,నష్టాలకు రక్షణగా భారత రాజ్యాంగంలోని పైఆర్టికల్స్ రక్షణగా నిలబడి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసులు రెడ్డి, బి.మనోహర్, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు వేణుగోపాల్, నాగ సుబ్బారెడ్డిలు, వ్యవసాయకార్మిక ఉభయ సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శివకుమార్, వి.అన్వేష్ లు, సుబ్రహ్మణ్యం, రైతు ఉభయ సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపాలకృష్ణయ్య, బి.దస్తగిరి రెడ్డి, ఎం.వి.సుబ్బారెడ్డి, భాస్కర్లు, సిఐటియు, ఏఐటీయూసీ, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఏ.రామ్మోహన్, చంద్రారెడ్డి, బాదుల్లా, మనోహర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఆర్.బాబు, లోక్ సత్తా నాయకులు దేవరకృష్ణ, రైతు స్వరాజ్య వేదిక అధ్యక్షులు శివారెడ్డి, తదితరులు మాట్లాడారు. సమావేశంలో వివిధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



(విశాఖపట్నం.జనవరి26, తరణం ప్రతినిధి)డాక్టర్ వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు ఎన్సీసీ కెడెట్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ మొదలైన విద్యాసంబంధమైనటువంటి విషయాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు,డాక్టర్ జి .వి. ప్రతాప్,డాక్టర్ బి.లక్ష్మి ఎన్సిసి కేర్ టేకర్ డాక్టర్ నికిత, భగవాన్,బాలకృష్ణ,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కె సంధ్యారాణి మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రం అందుకున్న వీరబల్లి కళాశాల ప్రిన్సిపల్ రఘురామయ్య



అన్నమయ్య జనవరి 26( తరణం బ్యూరో)ఉత్తమ సేవలకు గుర్తుగా75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అన్నమయ్య జిల్లా పోలీసు పెరడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్, చేతుల మీదుగా రాజంపేట నియోజకవర్గం లోని వీరబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రఘురామయ్య మెరిట్ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల నందు గత మూడు సంవత్సరములుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు తాగు నీటి వసతి, చెట్ల పెంపకం, దాతల సహకారంతో మైదానం అభివృద్ధి , విద్యార్థుల సంఖ్యను పెంచడం, మెరుగైన ఫలితాలు రాబట్టడం జరిగిందని తెలియచేశారు. రఘురామయ్య సేవలను గుర్తించి అవార్డు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి జన్మదిన వేడుకలు



సిద్దవటం జనవరి 26(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు సిద్ధవటం లోని ఎంపిడిఓ సభా భవనంలో వైసీపీ నేతలు ఘనంగా నిర్వహించారు మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏకుల రాజేశ్వరి రెడ్డి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్ భాషా పెద్దపల్లి మాజీ సర్పంచ్ కెవి సుబ్బయ్య, మాధవరం ఎంపిటిసి శివయ్య, జెసిఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం అక్కడికి వచ్చిన నాయకులు కార్యకర్తలు చిన్నారులకు కేక్ పంచిపెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌమ్యుడు, మంచి మనసున్న వ్యక్తి రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలిపారు రాజంపేట నియోజక వర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో డాక్టర్ మురళి మోహన్ రెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సి కె దిన్నెజెడ్పిటిసికి రెండు చోట్ల ఓట్లు?

**నీకిది తగునా వేర్వేరు చోట్ల వేర్వేరు పేర్లతో రెండు ఓట్లు చేర్చుకోవడం తప్పు కాదా?**

**తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి**



కమలాపురం, జనవరి 26(తరణం విలేకరి) కమలాపురంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారంఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మేనమామ ఇలాకాలో ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తనయుడు నరేన్ రామానుజులు రెడ్డి చింతకొమ్మదిన్నె జెడ్పిటిసి కి కమలాపురం బూతు నెంబర్ 29 చెన్నూరు బూతు నెంబర్ 71 లో వేరువేరు పేర్లతో ఓటు నమోదు చేసుకోవడం ఎంతవరకు సమంజసమని దీనిపై ఇదివరకే మేము ఆర్ఓ గారికి బిఎల్వోలకు ఫిర్యాదు చేసినాను పట్టించుకోలేదని ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టి కూడా తీసుకుపోతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు ప్రభాకర్ రెడ్డి నగర పంచాయతీ టిడిపి నాయకులు దివాకర్ రెడ్డి, 19 వ వార్డు కౌన్సిలర్ అజ్మతుల్లా, జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు రెడ్డి కరీం గంగవరం ప్రసాద్ రెడ్డి శంకర్ యాదవ్ చిన్న కృష్ణారెడ్డి రవీంద్రారెడ్డి మరియు టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కమలాపురం, జనవరి 26, (తరణం విలేకరి): 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కమలాపురం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ రాముడు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి, కౌన్సిలర్ నిఖిల్ రెడ్డి, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అలరించిన అలంకృత శకటాలు






విజయవాడ, జనవరి 26(తరణం ప్రతినిధి) రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ల సమక్షంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 12 అలంకృత శకటాలు తమ తమ శాఖల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించాయి. ఉత్తమ శకటాల ఎంపికై సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, ఆంధ్ర లయోలా కళాశాల అధ్యాపకులు డాక్టర్ మొవ్వ శ్రీనివాస్ రెడ్డి, పురపాలక శాఖ విశ్రాంత డిఈ జెట్టి రామకృష్ణ మోహనరావు లు న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించారు. ఇక విద్యాశాఖ, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, గ్రామ వార్డు సచివాలయాల శాఖ ల శకటాలకు వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు లభించాయి. రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఆయా శాఖల మంత్రులు ఉన్నతాధికారులను అభినందిస్తూ అవార్డులు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, డిజిపి కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి, నగర పోలీస్ కమిషనర్ కాంతిరాణా తాతా, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి విజయ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలో అడిషనల్ డైరెక్టర్ ఎల్ స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పోతుల కిరణ్ కుమార్, టి కస్తూరి భాయ్, సూపరింటెంట్ బి గోవింద నాయక్, డిడి తిమ్మప్ప ఇతర అధికారులు వారి సిబ్బంది వేడుకలను పర్యవేక్షించారు.

27.01_Thur-Tharanam 1-8.qxd 1/26/2024 6:49 PM Page 5



# నార్సింగి మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు

(మెదక్ జిల్లా) జనవరి 26 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగి మండలం లో 75 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నార్సింగీ మండలం ప్రభుత్వ కార్యాలయం వద్ద అధికారులు జండాలను ఆవిష్కరించారుస్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ హైమద్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎమ్మార్వో కరీం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ చిందం సబితా ప్రభుత్వ హాస్పిటల్ వద్ద డాక్టర్ రవికుమార్ .గ్రామపంచాయతీ వద్ద ఎర్రం అశోక్ సర్పంచ్. పలు గ్రామాల గ్రామపంచాయతీ వద్ద సర్పంచులు వల్లూరు సర్పంచ్ ఆనంద్ మహేశ్వరి. సంకాపూర్ సర్పంచ్ సుజాత శ్రీనివాస్. జప్తి శీను సర్పంచ్ షేక్ షరీఫ్. శేరిపల్లి సర్పంచ్ చెప్పాల మల్లేశం. భీమ్రావుపల్లి సర్పంచ్ కాపు ఎల్లమ్మ. సంకాపూర్ గ్రామపంచాయతీ వద్ద తండా సర్పంచ్ భూలక్ష్మి ఘనంగా జెండాలను ఆవిష్కరించారు మరియు ఐకెపి ఏపీఎం అశోక్ జెండాను ఆవిష్కరించారు పలుకుల సంఘాలు స్వచ్ఛంద సంస్థలు వద్ద జెండా ఆవిష్కరించారు సందర్భంగా ఎంపీపీ సబితా ఎర్ర అశోక సర్పంచ్ మాట్లాడుతూ 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చింది అన్నారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఎగరవేస్తారని పేర్కొన్నారు ప్రజలు దేశాలు ప్రతి ఒక్కరిని పేరుపేరునా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో



అధికారులు ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు పలు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సైబరాబాద్ లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## పాల్గొన్న..సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి

శేరిలింగంపల్లి, జనవరి 26 (తరణం ప్రతినిధి): సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..1950, జనవరి 26 న మనకు రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మన స్వాతంత్ర సమరయోధులు తీసుకువచ్చిన రాజ్యాంగం ద్వారానే మనం ఇప్పుడు ఒక ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. దేశం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగుదామన్నారు. రాజ్యాంగం ద్వారానే మన మంతా ఒక్కటిగా ఒకే దేశంలో ఉంటున్నామన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి కొన్ని చట్టాలు ఉంటాయి, ఆ చట్టల ద్వారానే ప్రజలందరూ ఒక క్రమమైన పద్ధతి ప్రకారం జీవిన విధానం కొనసాగిస్తున్నా మన్నారు. పోలీసులు ప్రజల ధనమాన, ప్రాణాలకు రక్షణగా ఉంటారన్నారు. రాజ్యాంగ ప్రకారం ప్రతీ ఒక్క పౌరుడు చట్టాలను అనుసరించి ఆత్మగౌరవంతో జీవిస్తారన్నారు. పోలీసులు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు, ప్రతీ ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటామని కంకణ బద్ధులవ్వాలని అన్నారు.ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ సేవలు కనబర్చిన 18 మంది పోలీస్ సిబ్బందికి అతి ఉత్కృష్ట సేవా పతకాలను సీపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి తో పాటు సైబరాబాద్ జాయింట్ ట్రాఫిక్



సీపీ నారాయణ్ నాయక్, సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి, డీసీపీ అడ్మిన్ రవి చందన్ రెడ్డి, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, మాదాపూర్ డీసీపీ జి.వినీత్, శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి, రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, మేడ్చల్ డీసీపీ నితికా పంత్, ట్రాఫిక్ డిసిపి డివి శ్రీనివాసరావు, డీసీపీ సైబర్ క్రైమ్స్ కె.శిల్పవల్లి, విమన్ అండ్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, డీసీపీ అశోక్, రాజేంద్రనగర్ ఏడీసీపీ రష్మి పెరుమాళ్, మాదాపూర్ ఏడీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ ఏడీసీపీ ట్రాఫిక్ వేణుగోపాల్ రెడ్డి, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీస్డబ్ల్యూ ఏడీసీపీ శ్రీనివాస్ రావు, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, సీఏఓ అకౌంట్స్ చంద్రకళ, సీఏఓ అడ్మిన్ గీత, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, సెక్షన్ల సిబ్బంది, పోలీసు సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు రీఫండ్...క్రైమ్ డిసిపి శిల్పవల్లి



శేరిలింగంపల్లి, జనవరి 26 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిధిలో కేసుల దర్యాప్తు, గుర్తింపు దర్యాప్తు అధికారుల ప్రాథమిక బాధ్యత అయితే, సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులు కోల్పోయిన మొత్తాన్ని రికవరీ చేయడం ప్రధాన సవాలు, అయితే ఆన్లైన్ ఆర్థిక మోసాలను నివేదించడానికి 1930 జాతీయ హెల్ప్ లైన్ నంబర్, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ చొరవతో, బాధితుడు వెంటనే ఫిర్యాదు చేస్తే కోల్పోయిన మొత్తాన్ని నిలిపివేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.నిలిపివేసిన మొత్తాన్ని బాధితులను ఓదార్చడానికి మొదటి అడుగుగా బాధితులకు తిరిగి చెల్లించాలి. ఈ ఏడాది జనవరి 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు 39 కేసులల్లో రీఫండ్ చేశారు. 1,49,41,670 మొత్తాన్ని బాధితుల ఖాతాల్లో జమ చేయాలని రంగారెడ్డి జిల్లా పదకొండవ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశారు. సైబర్ మోసాలను నిరోధించేందుకు ప్రజలు అప్రమత్తంగా

ఉండాలని, ఒకవేళ మోసం చేయబడితే వెంటనే 1930కు ఫోన్ చేసి %ట్ట్రజూం://ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% దీంతో అధికారులు పలు పొరల్లో లావాదేవీలను స్తంభింపజేసి, ఆ మొత్తాలను నిలిపివేయడానికి వీలవుతుంది. వారు ఎంత త్వరగా రిపోర్ట్ చేస్తే అంత ఎక్కువ మొత్తాన్ని నిలిపివేయవచ్చు రీఫండ్ ప్రాసెస్ బాధితుడుఫిర్యాదుదారుడు 457 సీఆర్పీసీ కింద కోర్టులో పిటిషన్ దాఖలు చేయాల్సి

ఉంటుంది, ఇది పోలీసుల అభిప్రాయం తీసుకొని, సరైన ప్రక్రియను అనుసరించిన తరువాత నిలిపివేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఆదేశాలు జారీ చేస్తుంది. కోర్టు ఆదేశాలు అందిన తర్వాత పోలీసు అధికారి బ్యాంకులకు సమాచారం అందిస్తారు, తద్వారా అనుమానితుడి ఖాతాల్లో నిలిపివేసిన మొత్తాన్ని బ్యాంకులు బాధితుల ఖాతాలకు బదిలీ చేస్తాయి.

# గచ్చిబౌలి డివిజన్ లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## పాల్గొన్న..మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, జనవరి 26 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గూడా కార్యలయంలో, నలగండ్లలో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ.. రెండు వందల ఏండ్ల బ్రిటిష్ రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దుచేసి మన దేశ ప్రజల హక్కుల కోసం రూపొందించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవంగా నిర్వహించు కుంటామన్నారు. ఎందరో మహానీయులు చేసిన త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రూపొందించిన భారత రాజ్యాంగం జనవరి 26, 1950 అమలులోకి వచ్చిన నాటి నుంచి మనం గణతంత్ర దినోత్సవంగా జరుపు కుంటున్నామన్నారు. రాజ్యాంగాన్ని రచించిన మహనీయులను ఎప్పటికీ స్మరించుకోవాలని మాజీ కార్పొరేటర్ కొమిరి శెట్టి సాయిబాబా పిలుపునిచ్చారు. అదేవిధంగా భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను క్రింది స్థాయి ప్రజల వరకు అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశ స్వాతంత్ర్యం మీద నేటి యువతకు సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత జాతి నిర్మాణ సమర యోధుల జీవిత విశేషాలను యువతకు తెలియ జేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం నల్లగండ్ల ప్రభుత్వ పాఠశాలలో ఆటల పోటీలలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనిఅభిమానులు, కాలనీ వాసులు, చిన్నారులు. స్థానిక నేతలు, కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లోపాల్గొన్న కార్పొరేటర్ లు



శేరిలింగంపల్లి, జనవరి 26 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జోనల్ కమీషనర్ స్నేహ శబరిష్, డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి, కార్పొరేటర్ లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, బిజెపి రాష్ట్ర నాయకులు కసి రెడ్డి భాస్కర్ రెడ్డి, వసంత్ కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి తదితర సంబంధిత అధికారులతో కలిసి జాతీయ జెండా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా మాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఈలు, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



ఖానాపూర్ జనవరి 26(తరణం బ్యూరో) 75 వ సంవత్సర గణతంత్ర దినోత్సవం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ కార్యాలయాలతో పాటు విద్యాసంస్థలు ప్రవేట్ సంస్థలు యువజన సంఘాలు కుల సంఘాలు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి దేశభక్తిని చాటుకున్నారు ఖానాపూర్ మున్సిపాలిటీలో చైర్మన్ అంకం రాజేందర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మల్లేష్ తాసిల్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ స్థానిక పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మోహన్ ప్రెస్ క్లబ్లో అధ్యక్షులు పడాల లక్ష్మీనారాయణ వివిధ రాజకీయ పార్టీ నాయకులు సైతం జెండాను ఎగురవేశారు పాఠశాలల్లో సాంస్కృత కార్యక్రమాలు ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పాటల పోటీల్లో గెలుపొందిన విజయతలకు బహుమతులు అందజేశారు

# మున్సిపల్ సిబ్బందికి జాకెట్స్ గ్లౌజుల పంపిణీ,

## చైర్మెన్ అంకం రాజేందర్



ఖానాపూర్ జనవరి 26(తరణం బ్యూరో) ఖానాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ సానిటేషన్ సిబ్బందికి రేడియంట్ జాకెట్స్ చేతి గ్లౌజులతదితర సమగ్రిని సిబ్బందికి ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ అందచేశారుగణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మున్సిపాలిటీ సానిటేషన్ సిబ్బందికి పారిశుద్ధ్య పనులు నిర్వహించేటప్పుడు ధరించేటటువంటిరేడియంట్ జాకెట్స్ చేతి గ్లౌజులు అందజేశామని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మనాల శంకర్ మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పెంబి ఎస్ ఐ రజనీకాంత్ కు కలెక్టర్ ఎస్పీ చే ప్రశంస పత్రం



ఖానాపూర్ (పెంబి)జనవరి 26(తరణం బ్యూరో) 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్మల్ లో జరిగిన వేడుకల్లో ఖానాపూర్ పోలీస్ స్టేషన్ సర్కిల్లోని పెంబికి చెందిన ఎస్సై రజనీకాంత్ కు శ పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ ఎస్పీ జానకిషర్మిల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు విధుల్లో అత్యంత ప్రతిభను కనబరిచిన ఎస్ఐ రజనీకాంత్ కు ప్రశంసా పత్రం లభించింది ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అఫ్రోజ్ కిషోర్ కుమార్ తో పాటు నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన..డాక్టర్ సి అంజిరెడ్డి



పఠాన్ చేరు, జనవరి 26 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని ఆర్.సి. పురం పట్టణం, భారతి నగర్ డివిజన్ లో 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేసిన బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ అంజి రెడ్డి. ఈ సందర్భంగా అంజి రెడ్డి మాట్లాడుతూ..మన దేశ ప్రధాని ప్రవేశపెట్టే పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఒకటే దేశం ఒకటే రేషన్ అనే నినాదంతో దేశ ప్రజలందరూ ఏకం కావాలని అదేవిధంగా ఇటీవల కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయోధ్యలో బాల రామ మందిరాన్ని నిర్మించడాన్ని ప్రపంచ దేశాలు గర్వించదగ్గ విషయమని బాల రాముని దర్శనం కోసం ప్రత్యేకంగా ట్రైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అని అన్నారు. ప్రతి ఒక్కరూ సనాత ధర్మాన్ని ఆచరిస్తూ వాటిని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామ చంద్రపురం, భారతి నగర్ డివిజన్ ల బిజెపి నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ పదాధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో ఆకట్టుకున్న గణతంత్ర వేడుకలు

### వివిధ శాఖల షేకటాల ప్రదర్శన
### త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నిర్మల్ జనవరి 26(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ఆశిష్ సంఘం ఎస్పీ జానకి షర్మిల మదన కలెక్టర్లు కిషోర్ కుమార్ నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ విజయలక్ష్మి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన సకటాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు కలెక్టర్కు గ్రామంలో పోలీస్ శాఖ వారిచే గౌరవ వందనాన్ని చేశారు ఈ సందర్భంగా అన్ని శాఖలకు చెందిన అధికారులు వివిధ రకాల ప్రదర్శనలను ఏర్పాటు చేశారు ప్రజలు శాంతి సౌభాగ్యాలతో మెలగాలని కలెక్టర్ అన్నారు సంక్షేమ పథకాలు ప్రభుత్వపరంగా ప్రజల అందించాలని శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి కోరారు అనంతరం జిల్లాలో గల వివిధ శాఖలకు చెందిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ తదితర ప్రజాప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఖానాపూర్ ఎంపీ ఓ చంద్రశేఖర్ కు ప్రశంస పత్రం

ఖానాపూర్ జనవరి 26(తరణం బ్యూరో) ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ లో మండల పంచాయతీ అధికారి గా చేస్తున్న చంద్రశేఖర్ కు నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాణ అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్పి జానకి షర్మిల జిల్లా పరిషత్ చైర్మన్ విజయలక్ష్మి నిర్మల్ శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ప్రశంసా పత్రం పొందిన చంద్రశేఖర్ను మండల పరిషత్ సిబ్బందితోపాటు పలువురు అభినందించారు

## గెలుపొందిన యువకులు బహుమతులు సర్పంచ్ చేతుల మీదుగా అందజేత



(మెదక్ జిల్లా) జనవరి 26 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలో ఉన్న సంకాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు సర్పంచి సుజాత శ్రీనివాస్ చేతుల మీదుగా మొదటి బహుమతిగా 4000 రూపాయలను రెండో బహుమతిగా 2000 రూపాయలను నాలుగు జట్లకు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరుగుతున్న ఈ గవర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందిస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు స్టూడెంట్ యూత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తిఅందరుఅలవర్చుకోవాలి:

### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ జనవరి 26(తరణం బ్యూరో) స్వతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తిని అందరు అలవర్చుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం లో 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు జాతీయ జెండా ను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆవిష్కరించారు. జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బంది కి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అతిపెద్ద భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి దిశా నిర్దేశం చేశారనీ పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు క్రమబద్ధంగా విధులు నిర్వహించాలని, ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం, వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి అని తెలిపారు. వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఇంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపినారు. ఎంతో మంది మహానుభావులు వారి వ్యక్తిగత జీవితాన్ని జైలుపాలు చేసుకుని బ్రిటిష్ వారిని ఎదిరించి సాధించిన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందన్నారు. అదే రాజ్యాంగం వ్యక్తి నిర్వహించవలసిన విధులను పేర్కొన్నదని, ఆ విధులను నిర్వర్తించడమే పౌరుల బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తిని అందించవలసిన బాధ్యత మనందరిదని ఎస్పీ పేర్కొన్నారు.పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడటంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎందరో వీర జవాన్లు సంఘ విద్రోహ శక్తులతో పోరాడి వారి ప్రాణాలను త్యాగం చేసినరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) వెంకటేశ్వర్లు, భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్., నిర్మల్ డిఎస్పీ గంగారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవీందర్ రెడ్డి, జిల్లాలోని సీఐలు, ఆర్.ఐ లు, ఎస్ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, డి.పి.ఓ అధికారులు మరియు సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖాందేవ్ ని దర్శించుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ జనవరి 26(తరణం బ్యూరో)ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని తోడసం వంశీయుల ఆరాధ్య దైవం ఖాందేవ్ ఆలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను ఆలయ కమిటీ చైర్మన్ తొడసం నాగొరావ్, ఆలయ పూజారులు, వంశ కటోడాలు, మహిళలూ సాదరంగా ఆహ్వానించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఖాందేవ్ , ఏనుగు, పులి దేవుళ్ళకు పూజలు చేసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశించారు. త్రాగునీటి సౌకర్యం గురించి ఆలయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే కి పురాతన బావిని చూపించగా దానిని బాగు చేసే దిశగా కృషి చేయాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇక్కడ త్రాగునీటి సౌకర్యంతో పాటు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుపగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఏర్పాట్లు చేసే దిశగా కృషి చేస్తానన్నారు. ఆపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆదివాసీలు ఈ పుష్యమాసంలో ఎంతో పవిత్రంగా నియమ నిష్ఠలతో ఉంటూ ఆది దైవాలను కొలుస్తుంటారు. నేడు పూస్య పౌర్ణమి సందర్భంగా తోడసం వంశీయులు తమ ఆరాధ్యదయమైన ఖాందేవునికి మహాపూజ నిర్వహించి, నూనె మొక్కను చెల్లించారు. తోడసం వంశ ఆడపడుచు మూడేళ్ల పాటు రెండు కిలోల స్వచ్ఛమైన నువ్వుల నూనె సేవించి మొక్కు చెల్లించడం ఆనవాయితీగా వస్తుంది. ఇది ఎంతో పవిత్రమైనదని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించడం జరుగుతుందన్నారు. ఆదివాసీల సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించ దిశగా అందరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఆదివాసి యువకులు అనేక గ్రామాలలో క్రికెట్ ఆటలు ఆడుతూ సమయం వృధా చేస్తున్నారని, సెలవులు ఉన్న సమయంలో ఆడతూ ఉండాలి కానీ, చదువులకు దూరం కావద్దన్నారు. యువకులు చదువుపై దృష్టి సారిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల పేర్లు నిలబెట్టుకొని మంచి స్థానాల్లో నిలవాలని అన్నారు.

## అమీన్ పూర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాలను కమీషనర్ తో కలిసి ఆవిష్కరించిన..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, జనవరి (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమిన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్, మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమీషనర్ జ్యోతి రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరి చంద్రకళ గోపాల్, ప్రమోద్ రెడ్డి, రాజేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు యునుస్, యువననాయకులు తుమ్మల రష్వంత రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలప్ప, దాస్ యాదవ్, నందారం రమేష్ గౌడ్, కొల్లూరి యాదగిరి, మాకం మల్లేష్, నల్ల మాధవరెడ్డి, నల్ల గోవర్ధన్ రెడ్డి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





రాజంపేట. జనవరి. 26 (తరణం ప్రతినిధి) రాజంపేట ఆర్డిఓ కార్యాలయ ఆవరణలో ఆర్డీవో రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామకృష్ణారెడ్డి ,ఎమ్మార్వో సుబ్రహ్మణ్యం రెడ్డిలు జాతీయ జెండాను ఎగరవేసి అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈరోజు మన అందరికీ శుభ దినం అన్నారు. 1950 జనవరి 26న స్వతంత్ర భారతావని సర్వపతాక సౌమ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రవర్తించిన రోజుని పురస్కరించుకొని ఈరోజు 75 వ గణతంత్ర వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మన జీవన ప్రమాణాలు మెరుగుపడి ఎన్నో రంగాల్లో ప్రగతి సాధిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో రాజంపేట డివిజన్ ను మరింత అభివృద్ధి సాధించేందుకు అందరం సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావులు త్యాగ ఫలితంగా మనకు 1947లో స్వాతంత్రం వచ్చిందన్నారు పాలనపరంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 1950 జనవరి 26న భారతదేశానికి రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించేందుకు భారత రాజ్యాంగం మనకు హక్కులను కల్పించిందన్నారు. ఈ గణతంత్ర దినోత్సవం మన దేశానికి ప్రాప్తించిన నిజమైన పండుగని అన్నారు. ఈ గణతంత్ర దినోత్సవాన్ని రాజంపేట లోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఆయా అధికారులు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర వేడుకల్లో సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో పలు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వారి ఆటపాటలతో అందరిని ఆకట్టుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఆర్డిఓ రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, ఎన్ సి సి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ సేవలకు డాక్టర్ లోకవర్ధన్ కు ప్రసంసాపత్రం



రాయచోటి జనవరి 26 తరణం ప్రతినిధి డాక్టర్ వై. ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ సేవలు అన్నమయ్య జిల్లాలో అర్హులైన పేదలకు అందేలా కృషి చేయడం లో ప్రతిభ కనబరిచిన జిల్లా ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ కు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ,డాక్టర్ లోకవర్ధన్ కు ప్రసంసాపత్రం బహుకరించారు.అవార్డు గ్రహీత డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ ఈ అవార్డు భాధ్యత ను మరింత పెంచినదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేస్తున్న డాక్టర్ వై. ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ స్మార్ట్ హెల్త్ కార్డ్స్ పంపిణీ లో జిల్లాను ప్రధమ స్థానం లో నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవల్లో తనకు సహకరిస్తున్న ఆరోగ్య మిత్రలు,టీమ్ లీడర్స్,నెట్వర్క్ ఆస్పత్రుల యజమానులు మరియు డి.ఎమ్.హెచ్.ఓ గారు,పి.హెచ్.సి వైద్యులు, ఆరోగ్య సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# మడితాటికి ఉత్తమ సేవా పురస్కారం

### - జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత.



రాయచోటి జనవరి26 తరణం ప్రతినిధి ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం అన్నమయ్య జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా మడితాటి నరసింహారెడ్డి ఉత్తమ సేవా పురస్కార ప్రశంసాపత్రం అందుకున్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలను ఉమ్మడి కడప జిల్లాలో విస్తరించడమే కాకుండా స్కౌటిజం ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించడానికి విశేష కృషి చేస్తున్నారు. ప్రస్తుతం స్కౌట్ అండ్ గైడ్స్ సెక్రటరీగానే కాకుండా సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి, డిఇఓ శ్రీరాం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు



కమలాపురం, జనవరి 26(తరణం విలేఖరి)75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కమలాపురం టీడీపీ కార్యాలయంలో యువ నాయకులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమలాపురంలోరెపరెపలాడిన మువ్వేనల జెండా.



కమలాపురం, జనవరి 26(తరణం విలేఖరి) కమలాపురం లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమలాపురం మండలంలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేట్ కార్యాలయం పై మువ్వెనుల జెండా రెపరెపలాడింది. కమలాపురం లోని ఎండిఓ కార్యాలయంలో, ఎమ్మార్వో కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో, నగర పంచాయతీ కార్యాలయంలో, మార్కెట్ యార్డులో, సచివాలయాల్లో, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, విద్యాసంస్థలలో జాతీయ జెండాను ఎగరవేశారు. కమలాపురం మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# అందరిలో దేశభక్తి ఉప్పొంగేలా నూతన జిల్లాలో 75 వ గణతంత్ర దినోత్సవ సంబరాలు .

### రాయచోటిలోని జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో జరిగిన 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలులో పాల్గొన్న ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి.



రాయచోటి జనవరి 26 తరణం ప్రతినిధి అందరిలో దేశభక్తి ఉప్పొంగేలా నూతన జిల్లాలో 75 వ గణతంత్ర దినోత్సవ సంబరాలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరగడం హర్షణీయమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం, జెడ్ పి చైర్మన్ ఆకెపాటి అమర నాధ రెడ్డి,ఇంచార్జి కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్,ఎస్ పి కృష్ణారావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నవరత్న పథకాల శకటాల ప్రదర్శనలను తిలకించడం తదితర కార్యక్రమాలలో అతిధులుతో పాటుశ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 75 ఏళ్ల గణతంత్ర దినోత్సవ సంబరాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని జిల్లాను త్రివర్ణ శోభితం చేశారన్నారు. ఊరు వాడా భారీ జాతీయ పతాకాల ర్యాలీలు, కార్యక్రమాలతో జాతీయ స్ఫూర్తి ఉప్పొంగిందన్నారు. దేశభక్తి ఉప్పొంగేలా పోలీసుల కవాతు, విద్యార్థులు, చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అనిర్వచనీయమన్నారు. శకటాల ప్రదర్శన, అధికారులు, సిబ్బందికిప్రశంసా పత్రాల పంపిణీ,పలు శాఖల ఆధ్వర్యంలోప్రదర్శించిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాట్లు, అర్హులైన లబ్దిదారులకు తదితర కార్యక్రమాలును అధికారుల బృందం చాలా చక్కగా నిర్వహించడంపై అధికారులను, సిబ్బందిని శ్రీకాంత్ రెడ్డి ప్రశంసించారు.

# రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందాలి....

### రాయచోటి వైఎస్ఆర్ సీపీ కార్యాలయం లో జాతీయ జెండాను ఎగురవేసి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి




రాయచోటి జనవరి 26 తరణం ప్రతినిధి రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందాలని వైఎస్ఆర్ సిపి రాయచోటి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కృషిఫలితమే మనకు స్వాతంత్ర్యం , స్వాతంత్ర్య భారతం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందన్నారు. అనేక మతాలు, భాషలు, సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయంగా మారిన భారత దేశ ప్రతిష్టను, సమున్నత కీర్తిని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ,లక్ష్యాలను సాధించేందుకు కృషి చేద్దామన్నారు.గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు.నూతన అన్నమయ్య జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ అహమ్మద్,వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,ఆసీఫ్ అలీఖాన్,ఫయాజ్ అహమ్మద్, పీఆర్ టి యు రాష్ట్ర క్రమశిక్షణ సంఘ గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరాజు, సీనియర్ సిటీజేన్ వారాదిరెడ్డి, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, షబ్బీర్,బిసి సెల్ విజయభాస్కర్, గౌస్ ఖాన్, మాజీ సర్పంచ్ మురళీ మోహన్ రెడ్డి,రియాజ్,అల్తాఫ్, ఇర్ఫాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్,జానం రవీంద్ర యాదవ్,మురికినాటి వెంకట్రామి రెడ్డి, పట్టణ జె సి ఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్, వాల్మీకి సంఘ అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు,అన్నా సలీం, భాస్కర్,ఇర్షాద్,నేలపాటి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి, హజరత్ ఖాదర్ వలీ,మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్,కొత్తిమీర ప్రసాద్,ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, జావీద్,అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి ఉప్పొంగేలా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### అంబరాన్నంటిన గణతంత్ర దినోత్సవ వేడుకలసంబరాలు
### వాడ వాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
### రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి





అన్నమయ్య జనవరి 26(తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రంరాయచోటిలోని జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం జరిగిన 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలులో ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅందరిలో దేశభక్తి ఉప్పొంగేలా నూతన జిల్లాలో 75 వ గణతంత్ర దినోత్సవ సంబరాలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగజరగడం హర్షణీయమన్నారు. అంబరాన్నింటినట్లుగాగణతంత్ర దినోత్సవ వేడుకల సంబరాలు నిర్వహించడం అద్వితీయ మన్నారు.అన్నమయ్య జిల్లా లో దేశభక్తి తో వాడ వాడలా మువ్వన్నెల జాతీయ జండా రెపరెపలాడిందన్నారు. జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం, జెడ్ పి చైర్మన్ ఆకెపాటి అమర నాధ రెడ్డి,ఇంచార్జి కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్,ఎస్ పి కృష్ణారావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నవరత్న పథకాల శకటాల ప్రదర్శనలను తిలకించడం తదితర కార్యక్రమాలలో అతిధులుతో పాటుశ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ 75 ఏళ్ల గణతంత్ర దినోత్సవ సంబరాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి జిల్లాను త్రివర్ణ శోభితం చేశారన్నారు. అన్నమయ్య జిల్లాలో భారీ జాతీయ పతాకాల ర్యాలీలు, కార్యక్రమాలతో జాతీయ స్ఫూర్తి ఉప్పొంగిందన్నారు. దేశభక్తి ఉప్పొంగేలా పోలీసుల కవాతు, విద్యార్థులు, చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అనిర్వచనీయమన్నారు. శకటాల ప్రదర్శన, అధికారులు, సిబ్బందికిప్రశంసా పత్రాల పంపిణీ,పలు శాఖల ఆధ్వర్యంలోప్రదర్శించిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాట్లు, అర్హులైన లబ్దిదారులకు తదితర కార్యక్రమాలును అధికారుల బృందం చాలా చక్కగా నిర్వహించడంపై అధికారులను, సిబ్బందిని శ్రీకాంత్ రెడ్డి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య సర్వీస్ సొసైటీ స్థలం కబ్జా పై సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష.

### మద్దతు తెలిపిన టిడిపి, వామ పక్షాలు, ప్రజా సంఘాలు.




మదనపల్లె జనవరి 26, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :చైతన్య సర్వీస్ సొసైటీ స్థలం కబ్జా పై సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన దీక్ష చేపట్టారు. గణతంత్ర దినోత్సవం రోజు బహుజన సేన ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష కు వామపక్ష నేతలు, తెలుగుదేశం, వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ తో పాటు పలువురు మద్దతు ప్రకటించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే టిడిపి నాయకులు షాజహాన్ బాషా, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్, బహుజన సేన నాయకుడు శ్రీ చందు, టిడిపి రాష్ట్ర రైతు కార్య నిర్వాహణ కార్యదర్శి రాట కొండ మధుబాబు, తెలుగు యువత కార్యదర్శి గండికోట గణేష్ బాబు, నాగూర్ వలి, గిరిష్, సీపీఐ నాయకుడు మురళి, వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పులి శ్రీనివాసులు తో పలువురు పాల్గొని దీక్ష చేస్తున్న వారికి అండగా నిలచి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైతన్య సర్వీస్ సొసైటీ లో ఆశ్రయం పొందుతున్న పిల్లలకి ఎన్నో సంవత్సరాలుగా సేవలు చేస్తున్న సొసైటీ వ్యవస్థాపకులు ఆనందన్ సేవలను అభినందించారు. చాలా సంవత్సరాల క్రితమే వశిష్ట స్కూల్ ఎదురుగా చైతన్య సర్వీస్ సొసైటీ కి స్థలము కేటాయించడం జరిగిందని, అనంతరం ఆ స్థలాన్ని మార్చి బికె పల్లి లో మరో స్థలాన్ని కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం ఆ స్థలం లో ప్రహరీ నిర్మాణం చేస్తుంటే దానిని కొంతమంది అడ్డుకొని కబ్జా చేయడం దురదృష్టకరమని విమర్శించారు. దీనిపై రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుని చైతన్య సర్వీస్ సొసైటీ కి న్యాయం చేస్తు పిల్లలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# అంబవరం విద్యార్థుల పాలిట వరం.

**ఒక అధికారిగా,సమాజ సేవకుడిగా,ఆధ్యాత్మికంగా, కళాకారునిగా సమాజంలో ఆయనకు ఒక ప్రత్యేక స్థానం.**

**విద్యార్థుల మంచి వ్యక్తిత్వానికి సమాజ మార్పుకు ఆయన చేసే ప్రయత్నానికి జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి కి మంచి గుర్తింపు.**

కడప జనవరి 26 (తరణం విలేకరి) కడప జిల్లా సర్వ శిక్ష అభియాన్ పథకాధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి వరుసగా ఐదో సారి ఉత్తమ జిల్లా అధికారిగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్. పి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య సంక్షేమ పథకాలను సమగ్రంగా అమలు చేయడంలో ఆయన విశేష కృషి కనపరిచినందుకు ప్రభుత్వము ఐదవ సారి 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడప



పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఈ అవార్డు అందుకోవడం జరిగింది.

ఒక జిల్లా అధికారిగా మరియు సమాజ సేవకునిగా ఆధ్యాత్మిక భావాలతో కూడిన విషయాలను సమాజానికి పరిచయం చేస్తూ విద్యార్థులకు మోటివేషనల్ స్పీచ్ ద్వారా విద్యార్థులకు వ్యక్తిత్వానికి మరియు క్రమశిక్షణకు నాంది పలుకుతూ సమాజ ప్రేరణకు ఆయన చేసే విశేష కృషికి తగిన గుర్తింపు దక్కిందని ఉన్నత అధికారులు మరియు ప్రజలు ప్రశంసలు మరియు అభినందనలు తెలిపారు.

# దేశ నాయకుల సేవలు చిరస్మరణీయం..

**- మహామూర్తుల త్యాగఫలమే స్వాతంత్రం.**

లక్కిరెడ్డిపల్లె జనవరి 26 తరణం విలేఖరి దేశ నాయకుల సేవలు చిరస్మరణీయమని త్యాగమూర్తుల సేవలను నేటి విద్యార్థులు యువత గుర్తుంచుకోవాలని లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ,మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల , ఎంపీడీవో కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా దేశంపై భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు మహా మూర్తుల త్యాగఫలమే దేశానికి స్వాతంత్రం వచ్చిందని దేశం కోసం ఎంతోమంది మహనీయులు ప్రాణత్యాగం చేశారని వారిని ఎల్లప్పుడూ మనం



స్మరించుకుంటూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డి , ఎంఈఓ లు చక్రే నాయక్, వెంకటసుబ్బయ్య,ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి , కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్ మాజీ సర్పంచ్ రవిరాజు, సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, ఎంపీటీసీల లక్ష్మీనారాయణ, శంకర్ నాయుడు ,ఉప సర్పంచ్ రాజారెడ్డి, వార్డు మెంబర్లు వరుణ్ కుమార్ ,బసయ్య ,మైనార్టీ నాయకులు చాన్ భాషా , జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ కంటి ఆసుపత్రిలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**ముసిపల్ పారిశుధ్య కార్మికులకు ఆహారం పంపిణీ.**

**మదనపల్లె లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.**

మదనపల్లె జనవరి 26, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి నందు శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. ఇందులో భాగంగా లయన్ భాస్కరాచారి జాతీయ జెండాను ఎగురవేసి వందనం గావించారు. అనంతరం అయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అశువులు బాసిన మహాత్ముల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. అదే







విధంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రిలీవింగ్ హంగర్ కార్యక్రమాన్ని నిర్వహించి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంజేయఫ్ పిఆర్ఓలయన్ గౌతమ్ రెడ్డి , 1వ వీపీ లయన్ వరలక్ష్మి, లయన్ సుధాకర్, లయన్ అరుణ్ కుమార్, ఐ హాస్పిటల్ చైర్మన్ లయన్ భాస్కర్ నాయుడు, లయన్స్ సర్వీస్ ట్రస్ట్ సెక్రటరీ లయన్ కె ఎస్ ఎస్.ప్రసాద్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎందరో మహానుభావులు పోరాట ఫలితంగా స్వాతంత్రం

**కలెక్టర్ హరి నారాయణన్**
**ఎస్పి తిరుమలేశ్వర్ రెడ్డి**
**ప్రజా ప్రతినిధులు**

నెల్లూరు జనవరి 26(తరణం బ్యూరో )ఎందరో మహానుభావుల పోరాట ఫలితంగా ఏర్పడిన గణతంత్ర భారతావనిలో ఆంధ్రప్రదేశ్ పునఃనిర్మాణంలో భాగంగా నవరత్నాల పథకాల ద్వారా నెల్లూరు జిల్లా అభివృద్ధిలో పురోగమిస్తుందని జిల్లా కలెక్టర్ యం హరినారాయణన్ పేర్కొన్నారు.75 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలునగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లోఅట్టహాసంగా, ఘనంగా జరిగాయి. జెడ్పీ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, శాసన మండలిసభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తి, శాసన సభసభ్యులు ఆనం రామ్



నారాయణ రెడ్డి, జిల్లాజడ్జి యామిని, జిల్లా ఎస్ పి తిరుమలేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ రోణంకి కుర్మానాథ్,నెల్లూరు మున్సిపల్ కమీషనర్ వికాస్ మర్మత్,కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, డి ఆర్ఓ లవన్న, అన్ని శాఖల జిల్లా అధికారులుహాజరయ్యారు.

# ఘనంగా పోలీస్ పేరెడ్ గ్రౌండ్లో సంస్కృతి కార్యక్రమాలు





నెల్లూరు జనవరి 26(తరణం బ్యూరో )75 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.మొదటిగా వందనాలు వందనాలు వీరులారా అంటూ బుజ బుజ నెల్లూరు కు చెందిన శేష ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు చేసిన నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది. తదుపరి జెడ్పిహెచ్ఎస్ దర్గామిట్ట స్కూల్ విద్యార్థులు చేసిన దేశభక్తి గీత నృత్య రూపకం స్వాతంత్ర పోరాట ఘట్టాలను కళ్ల ముందుంచారు. తదుపరి కె జి బి వి స్కూల్, కావలి వారి సలాం ఇండియా నృత్య రూపకం, జెడ్పిహెచ్ఎస్, బిట్రగుంట విద్యార్థులు చేసిన విభిన్న సంస్కృతుల సమ్మిళతమైన భారతదేశ గొప్పతనాన్ని వివరిస్తూ చేసిన భారతీయం నృత్య రూపకం వీక్షకుల కరతాళ ధ్వనులకు కారణమైంది. ఆ తదుపరి బొడ్డువారిపాలెం కు చెందిన ఓవెల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు సోల్జర్ దీమ్ గా దేశాన్ని అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికుల అమర త్యాగాలను గుర్తుచేస్తూ చేసిన నృత్య రూపకం చూపరులను కంటనీరు పెట్టించింది. చివరగా ముత్తుకూరు సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజి విద్యార్థినులు నయన మనోహరంగా, లయబద్ధంగా చేసిన సలాం ఇండియా నృత్య రూపకం హుషారును నింపింది.చివరగా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద సమయంలో తీసుకునే రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చేసిన ప్రయత్నం ఆహుతులను ఆలోచింప చేసింది. ఇళ్లలో గ్యాస్ సిలిండర్ లీకేజీ తో మంటలు చెలరేగితే ఎలా ఆర్పివేయాలో ప్రత్యక్షంగా చూపటం, పాడుపడ్డ బావిలో పడిన పిల్లాడిని ఏ విధంగా రక్షించాలో చేసి చూపిన విధానం అందరినీ ఆకట్టుకుంది.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**తహసీల్దార్ శ్రీనివాసులు**



నెల్లూరు జనవరి 26(తరణం బ్యూరో )సైదాపురంలోని రెవెన్యూ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగుర వేశారు.గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత వివరించారు.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.ఈ వేడుకల్లో ఉప తహసిల్దార్ అనూరాధ,ఆర్ఐ నారాయణ,వీ.ఆర్వోలు రమాదేవి, హైమావతి,డీలర్లు,వీ.ఆర్.ఏలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాలి..

**ఎస్సై చల్లా వాసు**



నెల్లూరు జనవరి 26(తరణం బ్యూరో )సైదాపురంలోని పోలీస్ స్టేషన్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్ఐ చల్లా వాసు జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు.ఈ వేడుకల్లో గణేష్,శ్రీలత,అశోక్,అంకుల్ రావు, స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



సిద్దవటం జనవరి 26(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మృదు స్వభావం కలిగిన వ్యక్తి, ప్రజా నాయకుడు రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి కడప బైపాస్ రోడ్డు నందు ఉన్న మేడా కార్యాలయం నందు శుక్రవారం ఎమ్మెల్యే సోదరుడు మేడా మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈకార్యక్రమంలో ఒంటిమిట్ట సిద్దవటం మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు అక్కడకు వెళ్లి వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# ధన్వంతరి ఫౌండేషన్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

కడప, కార్పొరేషన్ జనవరి 26,(తరణం విలేఖరి) 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ధన్వంతరిఫౌండేషన్ కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ఇన్ ఛార్జ్ పిఎస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. వేద పండితులు అన్నదనం హరి స్వామి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ ఇంచార్జ్ పిఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ధన్వంతరిఫౌండేషన్ బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పాటు పడుతూ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర రావు ,సత్యనారాయణ,, లక్ష్మణరావు,, హరి స్వామి, సుబ్రమణ్యం, పద్మనాభరావు, , రా మా శర్మ, మహిళా సభ్యులు లక్ష్మీదేవి,, రమా, విజయ, గాయత్రి,, నిర్మల, జయ శ్రీ,, పద్మ , పద్మలత, లాస్య, సుబ్బలక్ష్మి పద్మావతి పాల్గొన్నారు.,

# కలెక్టరేట్లో ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నెల్లూరు, జనవరి 26(తరణం బ్యూరో )నెల్లూరు కలెక్టరేట్లో 75వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కలెక్టరేట్లోని 100 అడుగుల స్థూపం వద్ద జాతీయ జెండాను జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ఆవిష్కరించారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ లవన్న, ఏవో షఫీమాలిక్, జిల్లా స్థాయి అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి సుధా భారతి, సమాచార శాఖ డిడి సదారావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.